నేటి దినపత్రిక
సూర్య
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్
మంగళవారం
31 అక్టోబర్
2023
పేజీలు 8

# బందీ ఖానలో బాల్యం





- వసివాడుతున్న చిన్నారుల జీవితం
- బడికి దూరమవుతున్న బాల్యం
- కొరవడుతున్న పురోగతి
- చేష్టలుడిగిన కార్మిక శాఖ
- బాల కార్మికుల లెక్కలు తేల్చడం లో విఫలం
- నిర్వీర్యంగా మారిన బాల కార్మిక చట్టాలు

బాలకార్మికులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పోతున్నారు. వారి కోసం రూపొందించిన చట్టాలు చతికిల పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక శక్తిలో వేలమంది  మంది బాలలు ఉన్నారు. ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు వెట్టి చాకిరీ చేస్తూ మగ్గిపోతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థకు అంతం లేకుండా పోయింది. బాలకార్మికుల సంఖ్యపై ప్రభుత్వం వద్ద ఎలాంటి గణాంకాలూ అందుబాటులో లేవని తెలుస్తోంది. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ సమస్యను పర్యవేక్షిస్తున్న జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ)కి సరైన నిధుల కేటాయింపులు లేకపోవడమే అందుకు కారణం. 2016లో సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎన్‌సీఎల్‌పీని విలీనం చేసినప్పటి నుంచి బాలకార్మికులకు సంబంధించిన రికార్డులు లేవని, వాటికోసం తరవాతి జనగణన దాకా వేచి చూడాల్సిందేనని గత ఏడాది పార్లమెంటులో పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్నిబట్టి బాల కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో

**ఉమ్మడి గుంటూరు జిల్లా లో బాల కార్మికుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పొట్ట గడవటం కష్టమైన అనేకమంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువులు మానేయించి కార్మికులుగా మార్చేస్తున్నారు. పలక, బలపం పట్టి ఉత్సాహంగా ఆటపాటతో చదువుకోవాల్సిన చిన్నారులు పలుగు పారా ఎత్తి, తాపీ పట్టి, బొచ్చెలు మోస్తూ, రాళ్ల కొడుతూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. సగటు మనిషి జీవనం ముందుకు సాగటం కష్టమైన తరుణంలో కోట కూడు గడవక పిల్లల చేత వెట్టి చాకిరీ చేయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించి వారిని చదువు వైపు దృష్టి మరల్చటానికి ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బాల కార్మికుల హక్కులు, వారికోసం రూపొందించిన చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవడానికి కార్మిక శాఖ అధికారులు భయపడి పోతున్నారు..**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో





### భవిష్యత్ తరాలు స్మరించుకునేలా

# అంబేద్కర్ స్మృతి వనం

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద్ ప్రకాష్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

భవిష్యత్ తరాలు స్మరించుకునే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద్ ప్రకాష్ అన్నారు. స్థానిక స్వరాజ్ మైదాన్ లో నిర్మాణం జరుపుకుంటున్న అంబేద్కర్ స్మృతి వనం పనులను సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ స్మృతి వనాన్ని ప్రపంచ స్థాయి పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్ది రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను **మిగతా 3వ పేజీలో**




# అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

- **జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**
- **ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి**
- **విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో పాల్గొన్న అధికారులు**
- **లంచం ఇవ్వటం, తీసుకోవడం నేరమే**
- **సమగ్రత ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అవినీతి రహిత సమాజం కోసం చట్టంపై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సెమినార్ లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , అడిషనల్ ఎస్పీ సుప్రజా , విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కే. ఈశ్వర రావు, గుంటూరు అడిషనల్ ఎస్పీ ఎం. మహేంద్ర , డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ ) కే. స్వాతి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కరీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లంచగొండితనం నేరమని, లంచం ఇచ్చిన వారు, లంచం పుచ్చుకున్న వారిని చట్ట ప్రకారం **మిగతా 3వ పేజీలో**

## పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జన్యావుల రామాంజనేయులు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్ )ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జన్యావుల రామాంజనేయులు ఎన్నిక య్యారు. విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పి.ఎ.సి.యస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2వ రాష్ట్ర మహాసభ లో రాష్ట్రస్థాయి నూతన కార్యవర్గం లో జిల్లాలోని పెడన బ్రాంచ్ నుండి రాష్ట్ర అసోసియేషన్ లో జన్యావుల రామాంజనేయులు కు చోటు దక్కింది. గతంలో రామాంజనేయులు జిల్లా అధ్యక్షునిగా వివిధ హోదాలలో పనిచేశారు. సహకార ఉద్యోగుల సమస్యల మీద ఆయన నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇకపై కూడా తనకు లభించిన వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నసహకార ఉద్యోగుల సమస్యలపై పని చేస్తానని హామీ ఇచ్చారు. జన్యావుల ఎన్నిక పట్ల ఎంప్లాయిస్ అసోసియేషన్ పెడన బ్రాంచ్ పరిధి లోని వివిధ సొసైటీల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు పై కేసులు మానూకో....రైతన్నలను ఆదుకో

నందిగామ, మేజర్ న్యూస్:చంద్రబాబు పై అక్రమ కేసులు మానుకోవాలని, రైతన్నలను ఆదుకోవాలని చందర్లపాడు తెలుగుదేశం శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా నిరసన కారులు ప్రత్తి పొలాలను సందర్శించి అక్కడ కూడా రైతాంగాన్ని ఆదుకోవాలని శ్రేణులు నిందించాయి. పంటపొలాలు పరిశీలించిన తెలుగు దేశం సీనియర్ నాయకుడు కోట వీరబాబు పంటలు ఎండిన తీరును చూసి, జగన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు ను నిర్బండించడం లో చూపుతున్న చొరవ, రైతుల కన్నీరు తుడవడం లో లేదని, ఒక్క శాసన సభ్యుడు గానీ, మంత్రి గానీ. ముఖ్య మంత్రి గానీ పంట పొలాలు పరిశీలించి రైతులను ఆదుకోడంలోచూపలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు చెప్పిన ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి వైపరీత్యాల నిధులు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జగన్ రెడ్డి రైతులను ఆదుకుంటే రైతు ఆత్మ హత్యల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానం లో ఎందుకుందో, కౌలు రైతుల ఆత్మ హత్యల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఎందుకు వుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, రైతు నాయకులు దుద్దుకురి శ్రీను, పాపాలు మాధవ, సూరిబాబు,గుత్తా కోటేశ్వర రావు నూకయ్య, సైదా, ప్రసాద్, చిన్న స్వామి, రవీంద్ర, రమేష్,పోపురి శ్రీను,ఇస్మాయిల్, లాల్ అహమ్మద్,మిక్కిలినేని ప్రసాద్, అరిగెల పూర్ణ,అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## 1 కోటి 13 లక్షలు రూపాయలు పనులను ప్రారంభించిన మాజి మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు



విజయవాడ పశ్చిమ అక్టోబరు 30( మేజర్ న్యూస్): స్థానిక 42 డివిజన్ పరిధిలోని 1 కోటి 13 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు. సోమవారం 42 డివిజన్ లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి డివిజన్లో ఉన్న ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో పర్యటనలో భాగంగా టెలిఫోన్ కాలనీ మెయిన్ రోడ్డు నిర్మాణం, శ్రీ సాయి అవి న్యూ రోడ్డు నిర్మాణం ఇందిరా ప్రియదర్శిని కాలనీ నందు కళ్యాణమండపం మొదటి అంతస్తు నిర్మాణం రైతు బజార్ రోడ్డు పేపర్ బాక్స్ ఏర్పాటు ఆఫీస్ పక్కన రోడ్డున సిసి రోడ్లు నిర్మాణం పనులను 1 కోటి 13 లక్షల రూపాయలతో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డివిజన్లో ప్రజల నుండి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ తనబుద్ధి శేఖర్ రెడ్డి, పడిగపాటి సుబ్బారెడ్డి , బండారి వెంకట్, అబ్దుల్ అజీజ్, శంకర్ రెడ్డి , కాపులపల్లి శ్రీనివాస రెడ్డి, పువ్వాడ వెంకటేశ్వరరావు, తిరుమారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్న పాలకులు పట్టించుకోరా - గోపు సత్యనారాయణ




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసీపీ అని తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీప ట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాత్రికే యుల సమావేశంలో గోపు సత్యనారా యణ మాట్లాడుతూ సాగునీరు అందక వరి పంటలు ఎండిపోతున్న వైసిపి పాలకులు పట్టించుకోకపోవడం చూస్తే రైతుల మీద నేటి వైసిపి పాలకులకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతోం దన్నారు. ఎకరానికి రైతు 30 నుండి 40 వేల రూపాయల పెట్టుబడి పెట్టి అప్పుల బాధతో రైతు అతలాకుతల మవుతుంటే కనీసం రైతు లను ఆదుకోకపోగా కనీసం రైతు లకు పంటలు పండించుకునేందుకు కూడా వైసిపి పాలకులు సాగునీరు అందించ లేకపోతున్నారు అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో దూర దృష్టితో పట్టిసీమ ప్రాజెక్టుఏర్పాటు చేసి కృష్ణా డెల్టాను ఆదుకునే విధంగా సాగునీరు రైతులకు అందించామని, నేటి వైసిపి పాలకులకు ఎంత మాత్రం దూరదృష్టి లేకుండా నీటిని సముద్రం పాలు చేసి రైతు ల పంట పొలాలకు సాగునీరు కూడా పాలకులు ఇవ్వలేకపోతున్నారు అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావు అని అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు, పామర్తి లక్ష్మణ్, ఆళ్ల మాధవ, బడే రమణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో టిడిపి జనసేన ప్రభంజనంతో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయం - టిడిపి నాయకులు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : చంద్రబాబు అక్రమ అరెస్టును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖండించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కృషి చేయడం అభినందనీయ మని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బండి రామకృష్ణను మచిలీపట్నంలోని జనసేన నియోజకవర్గం కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి.ఫణికుమార్ లు బండి రామకృష్ణను కలుసుకుని ఘనంగా సత్కరించారు. బండి రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ తరఫున తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన ప్రభంజనంతో వచ్చే ఎన్నికల లో వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయం అన్నారు. ఇప్పటికే వైసీపీ ప్రజా ప్రతి నిధులు గడపగడపకు, బస్సు యాత్రలకు వెళుతుంటే ప్రజలు చిదరించుకుంటు న్నారు అన్నారు. పరిపాలన దక్షుడు, విజన్ ఉన్న నాయకు డు చంద్రబాబు అని అలాంటి చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయం అన్నారు.

## స్పందన అర్జీల ను సకాలంలో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : స్పందన అర్జీల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీప ట్నం ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం నిర్వహిం చి వివిధ ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబం ధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాస లతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు,డ్వామా, డిఆర్డిఏ పిడిలు జి.వి. సూర్యనారాయణ, పి ఎస్ ఆర్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య,డి ఎస్ ఓ పార్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, దేవాదా యశాఖ ఏసి శాంతి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ లాగా ప్రత్యేక సంచార జాతుల కులాలకు సపరేట్ డి.ఎన్.టి కమిషన్ ఏర్పాటు చేయాలి




విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 (మేజర్ న్యూస్): ఎస్సీ ఎస్ టి కమిషన్ లాగా ప్రత్యేక సంచార జాతుల కులాలకు సపరేటు డి ఎన్ టి కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంచార జాతుల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదేశ్ ఆధ్వ ర్యంలో సోమవారం గాంధీనగర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశా రు. అనంతరం అయన మాట్లాడుతూ మా యొక్క జనాభా లెక్క తేల్చాలని మాకు రావాల్సిన రాజ్యాంగ హక్కులు కల్పించాలని సంచార జాతుల అభివృద్ధి మండలి ఏపీలో మొదలు పెట్టామని దీన్ని ఇక్కడినుండి ముందుకు తీసుకువెళ్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డి.ఎన్.టీ కమిషన్ ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వే షన్ మాదిరిగా మాకు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ పుట్నూరి వరలక్ష్మి డి.ఎన్.టి రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడు తూ సంచార జాతుల కులాలకి డి.న్.టీ అని ఒకటే ఒక సర్టిఫికెట్ ఇవ్వాలని అలాగే డి.ఎన్.టి అట్రాసిటీ ప్రవేశపెట్టాలి ప్రత్యేక డి.ఎన్.టి జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని వీటికోసం తన వంతు కృషి తను చేస్తానని అన్నారు. జాతుల అభివృద్ధి మండలి ఆంధ్ర ప్రదేశ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. వచ్చే నెల నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాలలో సంచార జాతులా ఆభివృద్ధి మండలి తరఫున సమావేశాలు నిర్వహిస్తామని అలాగే ఎస్టీ ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న మాదిరిగా 36జాతులు ఉన్న సంచార జాతుల కి De-Notified Tribes (DNT) కమిషన్ ఏర్పాటు చెయ్యాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవ్వలేని పక్షంలో ధర్నాలు రాస్తారోకులు చేస్తామని వాళ్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ధూళిపాళ్ల ఏసుబాబు రిటైర్డ్ ఎంఆర్ఓ సంచార జాతి నాయకులు, రొట్ట లక్ష్మీ గారు మహిళా అధ్యక్షురాలు దోమ్మ సత్యవతి మహిళా ఉద్యమ ఉపాధ్యక్షురాలు, కటారి రవీంద్ర, తెల్లివైకుంఠరావు, సుబ్రహ్మణ్యం, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నిర్ణయం వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు. మెయిన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు ఎప్పుడనేది మంగళవారం నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. స్కిల్ కేసులో ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు. మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని.. కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

## అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నేరస్తులుగా పరిగణించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందించేందుకే రాష్ట్రంలో భారీ ఎత్తున అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకే డీబీటీ ద్వారా నిధులు జమ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఉద్యోగులు తాము నిర్వహించాల్సిన పనులను చేయకపోవడం కూడా ఆవినీతి క్రిందకే పరిగణించాల్సి వుంటుందన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యవసాయాన్ని చేస్తున్న రైతులు కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు , కల్తీ క్రిమి సంహారక మందులతో నష్టపోతున్నారన్నారు. వీటి నివారణకు అవసరమైన విజిలెన్స్ , ప్రభుత్వ సిబ్బంది ఉన్నప్పటికీ రైతులు నకిలీలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు నిబద్ధతతో పని చేసినపుడు నకిలీలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధుల పట్ల అంకితభావం , మరింత నిబద్ధత లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తే అవినీతిని నిర్మూలించవచ్చని తెలిపారు. సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ నిత్యావసర వస్తువులలో కల్తీ జరుగుతున్నదని, కల్తీని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. సామాజిక అవగాహన, ఉద్యోగ నిర్వహణలో పారదర్శకత అవినీతిని నిరోధించడంలో తోడ్పడతాయన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కే. ఈశ్వర రావు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలు మరియు సంక్షేమ పథకాలలో అవినీతి అక్రమాలు మరియు పన్ను ఎగవేతలపై రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్, గుంటూరు యూనిట్ వారు చేపట్టిన తనిఖీలు, ప్రగతి గురించి వివరించారు. సుమారు రూ.8.50 కోట్ల విలువ కలిగిన నకిలీ విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులును స్వాధీన పరచుకొని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ వారోత్సవాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములు అవినీతి రహితంగా లబ్దిదారులకు అందేలా నిరంతరం కృషి చేయుటకు అవగాహన కల్పిస్తున్నామని తెలియచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని 2000 సంవత్సరం నుండి ప్రతి ఏడాది విజిలెన్స్ అవర్నెస్ వారోత్సవాలు అక్టోబర్ 30 వ తేది నుండి నవంబర్ 5 వ తేది వరకు ర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఈ ఏడాది నినాదం SAY NO TO CORRUPTION : COMMIT TO THE NATIONగా ప్రకటించిందన్నారు. అనంతరం అందరి చేత జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జే.మోహన్ రావు, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , సాంఘీక సంక్షేమ శాఖ డిడి మధుసూధనరావు, డి.ఎం. అండ్ హెచ్ఓ డా. శ్రావణ బాబు, సిపిఓ శేషశ్రీ , డిఇఓ శైలజ, పంచాయితీ రాజ్ ఎస్. ఇ బ్రహ్మయ్య , ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఇ సురేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలు స్మరించుకునేలా అంబేద్కర్ స్మృతి వనం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా రూపొందిస్తున్నారన్నారు. ప్రపంచంలో దాదాపు ఏడు వింతలు ఉంటే ఇవాళ భారతదేశంలో ప్రత్యేకించి ఆంధ్ర రాష్ట్రంలో ఎనిమిదో వింతగా అంబేద్కర్ స్మృతి వనాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు గుర్తింపు లభించిందన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ కూడా ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందంటే ఆయన వేసిన పునాదులకు నిదర్శనం అన్నారు. అటువంటి మహనీయునకు స్మృతి వనం ద్వారా ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకు వచ్చి స్మరించుకునేలా స్మృతి వనాన్ని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. ఈ కట్టడం చూస్తుంటే మనసు ఉప్పొంగుతుందని నిజంగా అనాడు ఆ మహనీయుని చాలా మంది చూసి ఉండరని నేడు ఈ అద్భుత కట్టడానికి కారకులను అభినందించక తప్పదని ఆయన అన్నారు దేశంలో ఒక అద్భుతమైన పాలరాతి విగ్రహాలు, పాలరాతి కట్టడాలు చూసాం కానీ ఇవాళ దాన్ని తలదన్నే విధంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. అంబేద్కర్ జీవితాన్ని తరతరాలు గుర్తించుకునే విధంగా 125 అడుగుల విగ్రహం స్మృతి వనం పనులు పూర్తి కావచ్చి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు కమిషన్ సభ్యులు అన్నారు.

# రైలు ప్రమాద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - భారాస ఏపీ అధ్యక్షుడు తోట

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజయనగరం జిల్లాలోని కంటకాపల్లి అలమండ సమీపంలో రైలు ప్రమాదం జరగటం దురదృష్టకరమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన ప్రయాణికుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటీవల కాలంలో దేశంలో రైలు ప్రమాద ఘటనలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. రైలు ప్రమాదాలు నివారించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఒరిస్సాలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటన మరవకముందే మరోమారు రైలు ప్రమాదం జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలున్నా



వాటిని సరిదిద్దకుండా రైల్వే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు తూతు మంత్రంగా తాత్కాలిక చర్యలు చేపడుతున్నారే తప్ప అధికారులు శాశ్వతంగా ప్రమాదాలను నివారించలేక పోతున్నారన్నారు. రైల్వేలను భద్రతకు భరోసా ఇవ్వలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేసి ప్రాణ నష్టం నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంలో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రయాణికులకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించి రెండు లక్షల రూపాయల పరిహారం అందించాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల నష్టపరిహారం అందించి వారి కుటుంబాల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొని తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

## విజయవాడలో రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటు

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. విజయవాడలో రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విజయవాడలోని బందర్ రోడ్డులో ఈ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రీజనల్ పాస్ పోర్ట్ కేంద్రంకు అదనంగా మరో రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటు కానుందని ఆఫీసర్ శివ హర్ష స్పష్టం చేశారువిజయవాడలో రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీస్ ఏర్పాటు వల్ల త్వరగా సేవలు అందుతాయని రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ శివ హర్ష తెలిపారు. పాస్‌పోర్ట్ ప్రింటింగ్ కూడా ఇక్కడ నుంచే జరుగుతుందని, దీని వల్ల త్వరగా జారీ ప్రక్రియకు వీలవుతుందని అన్నారు. కరోనా ప్రభావం తగ్గిన పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తుల సంఖ్య బాగా పెరిగిందని, పోస్టల్, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పాస్‌పోర్ట్‌లను జారీ చేస్తున్నట్లు చెప్పారు.

## బందీ ఖానలో బాల్యం

(మొదటి పేజీ తరువాయి)

అవగతమవుతోంది. ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, వార్డు, వీధుల్లో పర్యటించి బాల కార్మికుల లెక్కలు తేల్చాల్సిన అధికార గణం ఇంకా నిద్రావస్థలోనే ఉండిపోయింది. బాలకార్మికుల గణాంకాల కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘం 14 మంత్రిత్వ శాఖలను సంప్రదించినా సరైన సమాచారం లభించలేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుసుకోవచ్చు.. బాలకార్మికుల కోసం ఎన్‌సీఎల్‌పీ నెలకొల్పిన పాఠశాలలు సైతం మూడు, నాలుగేళ్లు పనిచేసి నిధుల కొరతతో మూతపడ్డాయి.

**చట్టాలున్నా ఫలితమేదీ?**

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అయిదు నుంచి 14 ఏళ్ల మధ్య వయసులో వేలమంది బాలలు పనుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. . అదే వయసు వారిలో అనేకమంది చదువు సంధ్య లేక బడి బయట ఉన్నారు. బాలకార్మిక శ్రామిక శక్తిలో 14–17 ఏళ్ల మధ్య వయసు వారు దాదాపు 48 శాతం ఉన్నారని ఇటీవల సేవ్ ది చిల్డ్రన్ సంస్థ లెక్కగట్టింది. వారిలో బాలికల కంటే బాలురే ఎక్కువగా ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80శాతం పిల్లలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పెద్ద పట్టణాల్లో పనులు ఎక్కువగా లభిస్తున్నందువల్ల చిన్నారుల వలసలు కొనసాగుతున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం– పట్టణీకరణ ప్రాంతాల్లో అయిదు నుంచి 14 ఏళ్ల వయసులోని బాలకార్మికుల్లో 50 శాతం పెరుగుదల కనిపించింది. అయితే దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాదిలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం వంటి కారణాలతో బడి ఈడు పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి తల్లిదండ్రులు వారిని పనులకు పంపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబాల అప్పులు సైతం చిన్నారులను బాలకార్మికులుగా మార్చేస్తున్నాయి. ఏదైనా పనిలో పిల్లలను నియమించడం 2016లో సవరించిన బాల, కౌమారదశ కార్మిక (నిషేధం– నియంత్రణ) చట్టం–1986 ప్రకారం గుర్తించదగిన క్రిమినల్ నేరం. కర్మాగారాల చట్టం–1948 ప్రకారం గనులు, పేలుడు, మండే పదార్థాల తయారీ సంస్థల్లో, ప్రమాదకర వృత్తుల జాబితాలో చేర్చిన పనుల్లో కౌమారదశలో ఉన్నవారిని నియమించకూడదు. ప్రమాదకర పరిశ్రమల్లో బాలకార్మికులను చేర్చుకోవడాన్ని రాజ్యాంగంలోని 24వ అధికరణ సైతం వ్యతిరేకించింది. దేశవ్యాప్తంగా బాలకార్మికుల్లో 55 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నట్లు ఐఎల్ఓ వెల్లడించింది. 63 శాతం బాలకార్మికులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది. వ్యవసాయేతర ప్రధాన రంగాలన్నింటా బాలకార్మికులు కనిపిస్తారు. 2014 డిసెంబరులో అమెరికా కార్మిక శాఖ బాలకార్మికుల ద్వారా ఉత్పత్తయిన వస్తువుల జాబితాను విడుదల చేసింది. వాటిలో 23 రకాలు భారత్‌లో రూపొందుతున్నట్లు వెల్లడించింది.

**సమష్టి కృషి అవసరం**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి. ఉచిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా బడి వయసు బాలలెవరూ విద్యకు, విజ్ఞానార్జనకు దూరం కాకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అనాథలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు జీవనోపాధి కోసం వారు బాల్యంలోనే పనులు చేయకుండా వారికి చేయూత అందించాలి. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడంలో సమాజమే కీలకంగా నిలుస్తోంది. పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో తెలియకపోవడం వల్లనే అది ఇంకా ఉనికిని చాటుకొంటోంది. తక్కువ వేతనంతో ఎక్కువ సమయం పనిచేయించుకోవచ్చనే ఉద్దేశంతో యజమానులు పిల్లలను పనుల్లో నియమించు కుంటున్నారు. బాలకార్మికుల నిషేధ చట్టాల గురించి యజమానులకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ప్రభుత్వ విధులకు ప్రజల మద్దతు తోడైతే బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం పెద్ద కష్టం కాదు. బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనే వాస్తవాన్ని సమాజానికి వివరించి దేశ సౌభాగ్యానికి పిల్లల చదువు, వారి సరైన ఎదుగుదల అత్యంత కీలకమని అర్థమయ్యేలా చేయాలి.

**కొరవడుతున్న పురోగతి**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు 1979లో గురుపాదస్వామి కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం తెచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేస్తున్నవారి పునరావాసంపై దృష్టి సారించేందుకు 1987లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక, ఉపాధి కల్పనా మంత్రిత్వ శాఖ బాలకార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. పలు స్వచ్ఛంద సంస్థలు బాలల విద్య, ఇతర వసతుల కల్పనకు కృషిచేసినా ఫలితం దక్కలేదు. బాలకార్మికుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాల వల్ల పురోగతి కొరవడుతోంది.

**బడికి దూరం :** పేదరికం, ప్రభుత్వ అరకొర విద్యా సదుపాయాలు బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి కారణాలని బీబీసీ నివేదిక నిర్ధారించింది. బాలురతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో బాలికలు చదువుకు దూరమై, ఇంటి పనుల్లో నిమగ్నమవుతున్నారని యునిసెఫ్ గుర్తించింది. పాఠశాల అందుబాటులో ఉన్నా విద్యావ్యయం భరించలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వేధింపులు, లింగ దుర్విచక్షణ వంటి కారణాలతో ఎక్కువ మంది బాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. పిల్లల సంపాదన కుటుంబ మనుగడకు కీలకమని తల్లిదండ్రులు భావించడమూ పిల్లలు బడికి దూరంకావడానికి ఒక కారణం. కొన్ని కుటుంబాల మొత్తం ఆదాయంలో 25 నుంచి 40శాతందాకా పిల్లల ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా.


యూనియన్ బ్యాంక్ Union Bank of India

మోదుకూరు బ్రాంచి
చుండూరు(మం), బాపట్ల జిల్లా
ఫోన్ 9653310351

**బంగారు నగల వేలము నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.15-11-2023, బుధవారం సాయంత్రం 4.00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.15-11-2023 మధ్యాహ్నం 2.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నికర తూకం గ్రాముల్లో |
| --- | --- | --- | --- |
| 1 | 103518540001605 | గుండ్రెడ్డి రాఘవ రెడ్డి ,తండ్రి రాజి రెడ్డి ,హెచ్.నం.1 18,మోదుకూరు | 42.5 |

తేది: 30-10-2023, ప్రదేశం: మోదుకూరు సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోదుకూరు బ్రాంచి చుండూరు(మం), బాపట్ల జిల్లా

## ఆర్డీఓ రాజు ను కలిసిన జాప్ సభ్యులు



ఉయ్యూరు, అక్టోబర్ 30బీ మేజర్ న్యూస్: స్థానిక ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నూతన ఆర్టీవో రాజుని కలిసిన జాప్ (జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) సభ్యులు. శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రెటరీ వెలివెల వెంకట రాజేష్, ఉమ్మడి కృష్ణాజిల్లాల అధ్యక్షుడు శీలం రాజా, సెక్రటరీ తుంగల ప్రదీప్, సభ్యులు నాగభూషణం, రంగారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్ఎ కి సమన్యలు పట్టవా?



అవనిగడ్డ మేజర్ మ్యాన్: అత్త కొట్టినందుకు కాదు, తోడికోడలు తొంగిచూసినందుకు బాధగా ఉందని వెనకటి సామెతని టిడిపి నేతలు గుర్తుచేశారు.స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు. నోటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబులు మాట్లాడే మాటలకు పాత సామెతలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆద్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. ఎంఎల్ఎ సింహాద్రి ఖమ్మంలో మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడి గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. ఖమ్మంలో తెలుగుదేశం జనసేన నేతలు నిరసన వ్యక్తం చేశారని, నియోజకవర్గంలోని రైతులు సాగు నీరు లేక వంట పొలాలు ఎండిపోతుంటే వంట చేతికి రాకపోతే అప్పులు తెచ్చి వంట వేసిన తమకు చావే శరన్యం అంటూ గగ్గోలు పెడుతుంటే నియోజకవర్గంలో వలు నమస్యలపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటుంటే మిత్రుడు అంబటి రాంబాబుని అడిగి నీరు తీసుకురాలేని సింహాద్రి రమేష్ బాబు మిత్రుడుపై దాడి జరిగిందంటూ ప్రెస్ మీట్ పెట్టి ఆరోపణ చేయడం ఎంత వరకు నమంజనం అంటూ ప్రశ్నించారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే వట్టించుకోకుండా మిత్రుడికి అన్యాయం జరిగిందంటూ గగ్గోలు పెడుతున్నారని నియోజకవర్గంలో గత సంవత్సరం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తూ ఎంఎల్ఎ కార్యాలయం ముందు శాంతియుత దర్నా చేయడానికి వెళ్ళిన జనసేన వీరమహిళపై స్వయంగా ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు దాడి చేస్తే తప్పులేదు కానీ ఖమ్మంలో ప్రతిపక్షాలపై నోరు పారేసుకున్న మంత్రి ముందు నిరసన తెలియచేసే తప్పు అయ్యిందా అని ప్రశ్నించారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బలాగా అక్టోబర్ 20 వ తేది శుక్రవారం అవనిగడ్డలో సింహాద్రి జనసేన వీరమహిళపై దాడి చేస్తే అక్టోబర్ 27 శుక్రవారం ఖమ్మంలో నిరసన సెగ కనిపించిందన్నారు. అవనిగడ్డలో జనసేన మహిళపై ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు దాడి చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి అని చూసిన ప్రతి ఒక్కరూ అగ్రహంతో ఊగిపోతున్నారని ఎం.ఎల్.ఎ ఎక్కడికి వెళ్ళిన అక్కడ నిరనన సెగ కనిపించే అవకాశం లేకపోలేదన్నారు. నేడు ఎంఎల్ఎ. సింహాద్రి నిజస్వరూపం బయటవడిందని మళ్ళీ నన్ను రౌడీ అన్నారని ప్రజల్లో తనకు తానే చెన్నకోవడం సింహాద్రికి సిగ్గుచేటన్నారు. మంత్రి అంబటి రాంబాబు సైతం ఖమ్మంలో జరిగిన దాడిని ఉద్దేశించి మాట్లాడుతూ వంగవీటి రంగా గురించి ప్రస్తావించారని, అంబటికి రంగా గురించి మాట్లాడే అర్హత లేదని యానం చిట్టిబాబు అన్నారు. జిల్లాకు రంగా పేరు పెట్టమని ముఖ్యమంత్రిని అడగలేని రాంబాబు రంగా గురించి. కులాల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ఎం.ఆదినారాయణరావు, ఘంటశాల రాజమోహన్ రావు, మోగావత్తు గోపి, యలవర్తి చిన్న, మండలి రాంమోహన్ రావు, యలవర్తి ఆది, రేవల్లె మాధవరావు,కొల్లూరి ఇమ్మానియేల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాంకో ఫ్యాక్టరీకి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించటం పై రగడ



జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలో ఉన్న రాంకో ఫ్యాక్టరీ విస్తరణకి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కేవలం వేల రూపాయలకే కట్టబెట్టడం దుర్మార్గమైన చర్య అని వైసిపి మాజీ పట్టణ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్ మాజీ వైసిపి మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ పాత్రికేయుల సమావేశంలో అన్నారు . సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేము అధికార పార్టీకి చెందిన వారమే అయినప్పటికీ స్థానిక అధిష్టానం చేస్తున్న అవినీతిని ఖండిస్తామని వారు హెచ్చరించారు. సుమారు 23 కోట్ల 40 లక్షల విలువచేసే పదకొండు ఎకరాల 70 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కేవలం 2 కోట్ల 34 లక్షల రూపాయలకే రాంకో ఫ్యాక్టరీ కి కట్టబెట్టడం వెనుక స్థానిక నాయకత్వం లోపాయి కారిక ఒప్పందమే అని వారు ఆరోపించారు.జగనన్న కాలనీకి కోట్లు పెట్టి భూమిని కొనుగోలు చేసిన ఉదయభాను ఈ భూమిని పేదవారికి కేటాయిస్తే ప్రభుత్వ సొమ్ము వృధా కాకుండా ఉండేది కదా అని వారు ప్రశ్నించారు. తన సొంత ప్రయోజనాల కోసమే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయటం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. రాంకో ఫ్యాక్టరీ వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికే అనేక ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రాంకో ఫ్యాక్టరీ ఈ ప్రాంత ప్రజానీకానికి ఉపాధి ఉద్యోగం సి ఎస్ ఆర్ నిధులు కేటాయించడంలో మొండివైఖరి చూపిస్తుందని లాభాలు వారికి ఆ ఫ్యాక్టరీ కాలుష్యం వలన వచ్చే నష్టాలు ఈ ప్రాంత ప్రజానీకానికి అని వారు ప్రశ్నించారు. ఒక చిన్న ఫ్యాక్టరీ జగ్గయ్యపేటలో రెండు కోట్లు పెట్టి డయాలసిస్ సెంటర్ కట్టిస్తే రాంకో ఫ్యాక్టరీ కేవలం 70000 రూపాయలు మెడిసిన్ ఇప్పించి ఏదో చేసామని గొప్పలు చెప్పుకుంటుందిని అన్నారు.సి ఎస్ ఆర్ గ్రాండ్స్ ను జగ్గయ్యపేటకు వందల్లో తమిళనాడుకు కోట్లల్లో ఖర్చు పెడుతుంది అని వారు అన్నారు.ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేవలం తమ స్వార్థ ప్రయోజనాలకే పని చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మేము న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఎండి పోతున్న పంట పొలాలకు నీరు అందించాలి : కటవరపు విజయరావు



గన్నవరం, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ : ఎండి పోతున్న వరి పంటకు నీరు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి కట్టవరపు విజయరావు రాష్ట ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు.సోమవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు గన్నవరం మండలంలోని పురుషోతప ట్నం, కొండపావులూరు, గొల్లనపల్లి, గన్నవరం గ్రామ సచివాలయాలలో వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా విజయరావు మాట్లాటు తూ పంట నష్టాబోయిన రైతులను వ్యవసాయ కూలీలను వెంటనే నష్టపరిహారం అందించాలని డిమెండ్ చేశారు. వర్ష భావం తక్కువగా ఉన్న మండలు కరువు మండలలుగా ప్రగటించాలని అన్నారు. రైతులకు కౌలు రైతులకు రుణ మాఫీ చెయ్యలని, వ్యవసాయం పై ఆదారుపడిన కుటంబలను గుర్తించి కరువు భత్యంగా 35 కి లోబియ్యం, ఇతర నిత్యావసర సరు కులు ఉచితంగా పంపిణీ చెయ్యాలి, వ్యవసాయ పనులు లేని ప్రాంతంలో ఉపాధి హామీ పథకం ద్వారారోజుకు 600 రూపాయలు 200రోజులు పని కల్పించాలని, కరువు ప్రాంతంలో విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని డిమెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్ధ సభ్యులు వెంగళ్ల శివయ్య, పడమట నరేష్, తాటి శివరామ కృష్ణ, రెడ్డి, సిహెచ్ వెంకటేస్వశరవు రైతులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతోన్న రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి : యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం, అక్టోబర్ 30, మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండలం తరిగొప్పల గ్రామం లో పంట పొలాలను పరిశీలించిన యార్లగడ్డ వెంకట్రావు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడు తూ... వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో దయానియమైన పరిస్థితి నెలకొందని నీరులేక బీడు పడిన పంట పొలాలను చూస్తే గుండె తరు క్కుపోతోంది. వరి వేసిన పొలాల్లో ఉరి వేసుకుంటోన్న రైతుల్ని చూస్తే హృదయం ద్రవించిపోతోంది. యువ తకు ఉద్యోగాలు లేక సామాన్య ప్రజలు పనిలేక వారిని అనేక రకాల ఇబ్బందుల కు గురి చేస్తూ, ప్రశ్నిస్తే అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతూ, ప్రజల్ని ఇబ్బందుల కు గురి చేయడం సరికాదని అన్నారు. ఈ రాష్ట్రానికి అనేక సేవలందించినటువంటి నారా చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రం సంపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబును అక్రమ కేసులు పెట్టి ఆయన ను వేధించడం ఈ ప్రభుత్వానికి సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల అధ్యక్షులు అరుమల్ల కృష రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్ల హనుక్, మండల మహిళా అధ్యక్షరాలు మండవ రమ్య, గ్రామ అధ్యక్షులు గోగినేని విష్ణు వర్ధన్ రావు, ఫిరోజ్, సుబాన్ అలి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం తోటే సామాజిక న్యాయం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : జగన్ ప్రభుత్వం తోటే సామాజిక న్యాయం రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎ జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సముచిత న్యాయం జరిగిందని జిల్లా పరిశీలకులు మర్రి రాజశేఖర్ తెలిపారు నవంబర్ రెండవ తేదీన అవనిగడ్డలో జరగనున్న సామాజిక సాధికార యాత్ర విజయ వంతం చేసేందుకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షించేందుకు అవనిగడ్డకు విచ్చేసిన ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు గత ప్రభుత్వాలు ఏవి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అధికారంలో భాగస్వామ్యం అంతంతమాత్రంగానే కల్పించారని కానీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రివర్గంలో కానీ నామినేటెడ్ పదవుల విషయంలో కానీ ప్రజాప్రతినిధులుగా గాని జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు అవకాశం కల్పించిన పరిస్థితి చూస్తే వారి పట్ల ముఖ్యమంత్రి చిత్తశుద్ధి ఏ పార్టీతో అర్థం చేసుకోవచ్చు అన్నారు ఈ సాధికార యాత్రలో మంత్రి జోగి రమేష్ మోపిదేవి వెంకటరమణ మంత్రి నాగార్జున ఎంపీ సురేష్ లతోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు అందువల్ల ఈ సామాజిక యాత్రను పార్టీ కార్యకర్తలతో పాటు పథకాల లబ్ధి పొందుతున్న వారు కూడా పాల్గొని విజయవంతం చేయాలని రాజశేఖర్ కోరారు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలు అన్ని పూర్తి చేశారని అందువల్ల ఈ సామాజిక సాధికార యాత్రను పండుగలాగా జరుపుకోవాలని అన్నారు అట్టడుగు వర్గాలను పైకి తీసుకువచ్చేందుకు నాలుగున్నర రెండుగా ముఖ్యమంత్రి చేసిన కృషి అలప్రదం అయింది అన్నారు అందువల్ల ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని ఎంపీ అయోధ్య రామిరెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు ఎంపీపీ తుంగల సుమతి దేవి సర్పంచ్ గో రుముచ్చు ఉమా పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపునాయుడుపాలెం గ్రామ సర్పంచ్ గా మేదరమెట్ల పవన్ కుమార్



నూజెండ్ల మేజర్ న్యూస్ : మండలంలోని గుర్రపునాయుడుపాలెం గ్రామ సర్పంచ్ గా పదవిబాధ్యతలు స్వీకరిస్తున్న మేదరమెట్ల పవన్ కుమార్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశపార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అందరి మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో లగడపాటి వెంకట్రావు, గంగినేని రామయ్య, మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళి యాదవ్, గంగినేని ఆంజనేయులు, గంగవరపు చందారావు, బచ్చు అంజిరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, నంబుల గురునాథం, గంగినేని చంద్రశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాసరావు, మరిడి సురేష్, గంగవరపు శ్రీను, పాలపోగు బాల గురవయ్య, దద్దాల బుల్లయ్య,వెంకటేశ్వర్లు మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవాలని జీవీ అడ్డుకోవాలని చూస్తున్నాడు : బొల్లా



వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గంలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవాలని మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు చూస్తే ఆయనకు ప్రజలు వాతలు పెడతారని శాసనస భ్యులు బొల్లా బ్రహ్మనాయుడు హెచ్చరించారు. పట్టణంలోని 27వ వార్డులో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి అధికారులతో కలసి ఎమ్మెల్యే బొల్లా హాజరయ్యారు..వార్డులోని ప్రతి ఇంటికీ తిరుగుతూ అందరినీ పలకరించి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, పార్టీలకు, కుల మతాలకు అతీతంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అంది స్తుందన్నారు. అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు, ఇళ్లస్థలాలు అందుకుని ఇళ్లు నిర్మించు కుంటున్న వారందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దివంగత మహానేత డాక్టరు వై.యస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా పేదలకు వైద్యం, ఉచిత విద్య, రైతు రుణమాఫీ, ఫీజురీఎంబర్స్‌మెంట్, ముస్లిం మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. 25సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు ఒక్కటి అంటే ఒక్కటి సంక్షేమ పథకం ప్రవేశపెట్టానని చెప్పగలరా అని ప్రశ్నించారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని ఎమ్మెల్యే బొల్లా కోరారు. ప్రజలను ఓటు అడగటానికి మాస్కు కట్టుకొని, టోపీ పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి జీవీ ఆంజనేయులుకు పట్టిందని ఎద్దేవా చేశారు. మాస్క్ తీసి ప్రజలను ఓటు అడిగితే ముఖాన ఉమ్మేస్తారనే భయంతో జీవీ మాస్క్ పెట్టుకున్నారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే 40 ఎకరాలుగా ఉన్న సింగరచెరువును 270ఎకరాలకు పెంచి మంచినీటి సమస్యను తొలగించానని అన్నారు. జీవీ ఆంజనే యులు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎప్పుడైనా సింగ రచెరువు దగ్గరకు వెళ్లారా అని ప్రశ్నించారు. పట్టణంలో జరుగుతున్న అనేక అభివృద్ధి పథకాల ను అడ్డుకునేందుకు కోర్టులకు వెళ్లడం తప్పా జీవీ ఆంజనేయులుకు ఏమీ తెలియదన్నారు. నియోజ కవర్గ ప్రజలపై జీవీ ఆంజనేయులుకు కసి, పగ తప్ప ఏమాత్రం అభిమానం లేదని ఎమ్మెల్యే బొల్లా విమర్శించారు. పట్టణంలో పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఏరియా ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, దాని పక్కనే బాలికల ఉన్నత పాఠశాల పనులు దాదాపు పూర్తికావచ్చాయన్నా రు. జీవీ ఆంజనేయులు మంత్రి కావా లని కంటున్న కలలు కల్లలుగానే మిగిలిపోతాయని చెప్పారు. బొల్లాపల్లి మండల ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్న వరికపూడిశెల ప్రాజెక్టు పేరును కూడా పలకడం జీవీ ఆంజనేయులుకు తెలియలేదంటే అతనికి ప్రజా సమస్యల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లమవుతుందని విమర్శించారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతం రుణం తీర్చుకోవడానికే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్ర ను విజయవంతం చేయండి : బొల్లా



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు నియో జకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో నేడు శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య సమా వేశం ఏర్పాటు చేశారు. సమావేశ కార్యక్రమంలో పాల్గొన బొల్లా బ్రహ్మనాయుడు సభ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నవంబర్ 7వ తారీఖున వినుకొండ నియోజకవర్గ లో జరగబోయే సామాజిక సాధికార యాత్ర జయప్రదం చేయాలనేదే సమావేశ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. మన నియోజకవర్గంలో ఈ యాత్ర ను విజయవంతం చేయటం మన బాధ్యతగా భావించి, వినుకొండ నియోజ కవర్గ లోని అన్ని గ్రామాల్లో ని ప్రజలు కార్యక్రమంలో పాల్గొనేలా నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యాత్ర ముందుగా మన నియోజకవర్గంలోని నూజండ్ల మండలం ముప్పరాజు వారి పాలెం గ్రామం నుండి ప్రారంభమౌతుందని, అక్కడి నుండి నూజండ్ల మీదుగా సాయంత్రం 4 గంటలకు వినుకొండ కు చేరుకుంటామని, వినుకొండ పట్టణలోని శివయ్య స్తూపం వద్ద భారీ బహిరంగ సభ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మనమందరం యాత్ర లో మెదటి నుండి చివరి సభ వరకు ప్రతి ఒక్కరం పాల్గొనేలా ఉండాలని సూచించారు. వినుకొండ లో నిర్వహించే భారీ బహిరంగ సభ లో మన రాష్ట్ర మంత్రివర్గం లోని అన్ని శాఖల మంత్రులు అందరూ పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగాలు చేయనున్నారని తెలిపారు. అందుమూలంగా అన్ని మండలాల నాయకులు అందరూ యాత్ర ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కార్యక్రమం తో మన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తల భలం ను చూపించాలని,అలాగే మన పల్నాడు నుండి భారీ ఎత్తున ఘన స్వాగతం పలికే విధంగా మనం కార్యక్రమం ను జయప్రదం చేయాలని తెలిపారు.

# జనసేన నుండి వైసీపీలోకి చేరికలు : రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : వైయస్సార్ సిపి లో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం, గుర్తింపు లభిస్తుందని, ఎన్నికల సమయంలో జనసేన నుంచి వైయస్సార్సీపీలోకి చేరికలు పార్టీ శ్రేణులకు ప్రోత్సహాన్నిస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలో నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు ఆధ్వర్యంలో జనసేన నేత రాయుడు బాలకృష్ణ, ఆయన మిత్రబృందం అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఎన్నికలకు సమయంలో ప్రతిపక్ష పార్టీ నుండి యువత, నాయకులు వైసీపీలో చేరటం ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న ఆదరణకు నిదర్శనమన్నారు. రాయుడు బాలకృష్ణకు, ఆయన మిత్రులకు అభినందనలు తెలియజేసి, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక నాయకులతో కలిసి పనిచేసి, పార్టీ అభివృద్ధికి, విజయానికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ ఆకుల రమేష్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, తోట లక్ష్మీనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, నాయ కులు తదితరులు ఉన్నారు

# కరాటేలో ప్రతిభ చాటుకున్న సత్తెనపల్లి విద్యార్థులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా మంగళగిరి షాదిఖానాలో కరాటే ఇన్విటేషనల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ జరిగినది. ఈ టోర్నమెంట్లో సత్తెనపల్లికి చెందిన షీకోకాయ్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు 12మంది విజయఢంకా మోగించారు. మంగళగిరిలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ "కటా" విభాగంలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థుల వివరములను సెన్‌సాయ్ అనుముల రాంబాబు, షిహాన్ అనుముల రామయ్యలు తెలియజేశారు.

వ్యక్తిగత బాలికల "కటా" విభాగం: 1) యస్.యస్.యస్ అక్షర – గోల్డ్ మెడల్ 2) యస్.శరణ్య – గోల్డ్ మెడల్ 3) టి.నిఖిత – సిల్వర్ మెడల్ 4) బి.అక్షయ – బ్రౌంజ్ మెడల్.

వ్యక్తిగత బాలుర "కటా" విభాగం: 1) యల్. కిరీట్ –గోల్డ్ మెడల్ 2) టి.అఖిల్ – గోల్డ్ మెడల్ 3) యస్.సాయిరాం రెడ్డి – సిల్వర్ మెడల్ 4) కె.టి. ప్రకాష్ – సిల్వర్ మెడల్ 5) యల్.గేష్ణు ఆషిత్ – బ్రౌంజ్ మెడల్ 6) యస్.కె.ఇదాయతుల్లా –బ్రౌంజ్ మెడల్ 7) బి.సత్యన్నారాయణ – బ్రౌంజ్ మెడల్ 8) ఎన్.పవన్ చూడయ్య ౦ బ్రౌంజ్ మెడల్ సాధించినట్లు వారు వివరించారు. ఇంతటి ఘనవిజయం సాధించి సత్తెనపల్లికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థినీ, విద్యార్థులను సెన్‌సాయ్ అనుముల రాంబాబు, షిహాన్ అనుముల రామయ్యలు ప్రత్యేకం%గా అభినందించారు.

# అధిక ధరలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన లో ప్రజలు అల్లాడిపోతున్నారని అధిక ధరలు ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా ప్రజలు కదలాల్సిన అవసరం ఉందని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. మాచర్ల పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవకాశవాద రాజకీయాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలి చేస్తుందని అన్నారు. విపరీతమైన ధరలతో ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఆయిల్ గ్యాస్ ధరలు ప్రజలు భరించలేని విధంగా ఉన్నాయన్నారు. దాని ప్రభావం ఇతర నిత్యావసర సరుకులపై కూడా పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం బటన్ నొక్కి ప్రజలకు డబ్బులు వేస్తే సరిపోతుందని అనుకుంటుందని ప్రజలు పడే ఇబ్బందులను గమనించడం లేదని అన్నారు డబ్బులు వేయడాన్ని మా పార్టీ స్వాగతిస్తుందని అలాగే నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజలపై పడుతున్న భారాల సమస్య నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల ఈ సమస్యలపై ఏమాత్రం జగన్ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సి ఎస్ టి బి సి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కీలుబొమ్మలను చేశారు తప్ప వాటికి నిధులు విధులు లేవన్నారు మెగా డీఎస్సీ ఎప్పుడు వేస్తారో తెలియదని నిరుద్యోగులు దానికోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వర్షాబావ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఎంత వర్షపాతం పడింది ఆయా ప్రాంతంలో వ్యవసాయ పరిస్థితులు ఏంటి ప్రజలకు తెలియజేసి రైతులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తారు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. మాచర్ల ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం వరకపూడిసెల పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు వెంటనే చెప్పాలన్నారు. ఇటువంటి సమస్యలన్నింటిపై సిపిఎం ప్రచార జాతాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నదని నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ ద్వారా ప్రభుత్వాలను నిలదీయనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రచార జాతాలకు మద్దతు తెలిపి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు నాయక్ స్థానిక నేతలు బండ్ల మహేష్, వై సురేష్, వెంకటరత్నం, శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదకు వాకర్ అందజేత



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో కంభంపాటి గాలేశ్వరరావు సహకారంతో నిరుపేదకు వాకర్ ను అందజేశారు. దుర్గి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్యవైశ్య దారా ఏడుకొండలు భార్య వనిజ కుమారి కాలుకు పోలియో రావడంతో నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని 3500 రూపాయల విలువ గల స్టీలు వాకర్ ను దారా వనిజకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్ష ,కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకట నాగేశ్వరావు, కపలవాయి ప్రసాద్, మేడ%శీ% నాగేశ్వరావు, సభ్యులు చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, నేరెళ్ల నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజశేఖర్ సమక్షంలో వైయస్సార్సిపిలో చేరనున్న నవీన్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : వ్యాపారవేత్త గోమాత నవీన్ రావు వైసీపీలో చేరనున్నారు. హైదరాబాద్ నుండి వ్యాపారాన్ని విస్తరించే క్రమంలో తమ కుటుంబాన్ని పట్టణానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలనేది తన సంకల్పం అన్నారు. ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటున్న ప్రజానేత శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సమక్షంలో త్వరలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన మర్రిని కలిశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాసేవలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, పార్టీ ని బలోపేతం చేయటానికి జగనన్న ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని అందరికీ తెలియజేయలన్నారు. రానున్న ప్రజా క్షేత్రంలో జగన్ కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంకే కళ్యాణ్, బషీర్, మహబుల్లా ,రబ్బానీ, నవీన్ మిత్రబృందం ఉన్నారు.

## ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రవి శంకర్ రెడ్డిని సోమవారం స్థానిక ఎమ్మార్పీస్ నాయకులు కలిశారు. పల్నాడు జిల్లా లో మాదిగ జాతి కి సంబందించిన పలు కేసుల విషయాలను ఎస్పీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, పల్నాడు జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ మెంబెర్ కోట సుబ్బు మాదిగ, జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ, తో పాటు పలువురు సీనియర్ నాయకులు వున్నారు.

## జండా దిమ్మెను పగలగొట్టిన వారిని శిక్షించాలి: జనసేన నాయకులు బాలాజీ

నాదెండ్ల మేజర్ న్యూస్ : మండలంలోని గణపవరం గ్రామంలో 1వ వార్డు అంబేద్కర్ కాలనీలో శనివారం జనసేన కార్యకర్తలు నాయకులు కలిసి జనసేన జెండా ప్రతిష్ట చేయటం జరిగింది. ఏర్పాటు చేసి రోజు గడవకముందే వైస్సార్ సీపీ నాయకుని సంతలో పనిచేసే ముసలయ్య, అతని కుమారుడు మధు, వార్డు వాలంటీర్ అశోక్, పూర్ణయ్య కలిసి జెండా దిమ్మెన పగలగొట్టారు. తామే ఈ పని చేసినట్టు స్థానికి వైసిపి ఇంచార్జ్ కి సమాచారం అంధించి పరారీ అయ్యారు. ఇది తెలుసుకుని ఆ వార్డు జనసేన నాయకులు పెద్దలు అడగటానికి వెళితే వారు పరారిలో ఉన్నట్టు తెలిసింది. ఈ దుశ్చర్యలో నియోజకవర్గ వైసిపి నాయకుల ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మాకేమి తెలియదని వారు ఖండిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ విషయంపై జనసేన పార్టీనాయకులు పెంటేల



బాలాజీ మాట్లాడుతూ వైసిపి పెద్దల ప్రమేయం లేకపోతే ఆ పెద్దల కాల్ లిస్ట్, జెండా పడేసిన వారి కాల్ లిస్ట్ మీడియా ముఖంగా అందించి నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ విషయం పై జనసేన నాయకులు పెంటేల బాలాజి నాదెండ్ల ఎస్ ఐ కు సమాచారం అందించారు.

పెంటేల బాలాజి మాట్లాడుతూ వైసీపీ మంత్రి విడదల రజనికి ఓటమి భయం పట్టుకుందని రోజు రోజుకి నియోజకవర్గంలో మంత్రి పై వస్తున్న వ్యతిరేకత తట్టుకోలేక వార్డుల్లో, గ్రామాల్లో బెదిరింపులకు, దాడులకు దిగుతున్నారని అన్నారు. ఈ పౌరుషం అభివృద్ధి లో చూపించాలే కానీ, ఇలా జనసేన పార్టీ జెండా లపై, కార్యకర్తలపై కాదని, ఈ నాలుగున్నర సంవత్సరాలనుండి చిలకలూరిపేట నియోజకవర్గం మీరు చేసిన అభివృద్ధి ఏంటో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేసారు, చిలకలూరిపేట నియోజకవర్గంలో మీరు శాశ్వత ఎమ్మెల్యే కాదని , ప్రజలు మీ దౌర్జన్యం చూస్తూనే ఉన్నారని బాలాజీ అన్నారు. దీనిపై పోలీస్ వారు నిష్పక్షపాతంగా చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు డిమాండ్ చేసారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడప ఉక్కు ఏర్పాటు కోసం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎన్జీఓ హోమ్ లో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభానీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయ రాజు, ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్జి, ఏపీ ఎన్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి వేముల శ్రీనివాస్, టి.ఎన్.ఎస్. ఎఫ్ నాయకులు సాయి, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి కోటా సాయి, ఏ.ఐ. ఏఎఫ్. నాయకులు జంగాల చైతన్య మాట్లాడుతూ విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడం జరుగుతుందన్నా రు. ఇందులో భాగంగా నవంబర్ 8వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదాన వెంకట్, కెవిపిఎస్ నాయకులు సుందరయ్య, గాంధీ స్మారక సంఘం ఈదర గోపీచంద్, ఏ.ఐ వై.ఎఫ్. నాయకులు ఆనంద్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం : మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12422 మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కార్యాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై మంత్రి విడదల రజిని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ నాటికి మొత్తం 11208 మెడికల్ క్యాపులు పూర్తిచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్, ఆరోగ్యశ్రీ సీఈవో హరీంద్రప్రసాద్, ఏపీఎంఎస్ ఐడీసీ ఎండీ మురళీధర్‌రెడ్డి, డీఎంఈ నర్సింహం గారు, డీహెచ్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైసిపి బస్సు యాత్రను బహిష్కరిస్తున్న ప్రజలు : జనసేన అధ్యక్షులు గాదె



నాదెండ్ల, మేజర్ న్యూస్ : వైస్సార్సీపీ ప్రభుత్వం చేపట్టిన సామాజిక బస్సు యాత్రను రాష్ట్ర ప్రజలు బహిష్కరిస్తున్నారని జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కనసేన కార్యదర్శి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో గణపవరం గ్రామము లోని 5 వార్డు లలో స్థానిక పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన 5 జండాల ఆవిష్కరణ అనంతరం జరిగిన బహిరంగ సభలో గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించాలని, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రానున్న ఎన్నికలలో టీడీపీ తో కలసి వైసీపీని గద్దె దించాలన్నారు. తొలుత శాంతి నగర్ వద్ద నున్న భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డులో ర్యాలీ నిర్వహించారు. డప్పుల మోతతో, బాణసంచా ధ్వనితో, కార్యకర్తల నినాదాలతో గణపవరం గ్రామం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు కడప మాణిక్యాలరావు, ఇస్మాయిల్ బేగ్ , కార్యదర్శులు నిశంకర్ శ్రీనివాసరావు, అనురాధ, కోమలి, సంయుక్త కార్యదర్శులు సుభాని, జ్యోతి చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ బాషా, గణపవరం గ్రామ జనసేన పార్టీ నాయకులు లీలా కిషోర్, గాలి రాజా, తోటకూర రమేష్, తులం శ్రీను, పసుపులేటి సాయి వీర మహిళలు కోటేశ్వరమ్మ, సుమలత, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం : షేక్ నాజర్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీల అభ్యున్నతే పరమావధిగా పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు అనేక సంక్షేమ పథకాల్లో పెద్దపీట వేస్తున్నారని నియోజకవర్గ వైసిపి మసీదుల ప్రచార కమిటీ ప్రతినిధి షేక్ నాజర్ పేర్కొన్నారు. రాష్ట్ర వర్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "హర్ దిల్ మే వైయస్సార్.. హమ్ సబ్ జగన్ కే సాత్" అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం చేబ్రోలు మండలం వడ్లమూడి లోని మసీదు ఆవరణలో మసీదు కమిటీ ప్రతినిధులు, సభ్యులు మసీదు ఫేష్ ఇమామ్, మోజోన్లతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా షేక్ నాజర్ మాట్లాడుతూ 2019లో సీఎం అయిన జగన్ ఏ ఒక్క ముస్లిం కూడా ఆర్థిక ఇబ్బందులతో వెనుకబడి పోకూడదు అని ఆలోచనతో వారి అభ్యున్నతి కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. నవరత్నాలతో ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తూ వారి కుటుంబాల్లో ఒక సభ్యుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. ముస్లిం మైనార్టీలకు ప్రత్యక్షంగా పరోక్షంగా అందుతున్న సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించారు. పేద మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం ద్వారా ఉన్నత చదువులను అందుబాటులోకి తెచ్చిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి కింద మూడు లక్షల మంది ముస్లిం విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి 15,000 రూపాయలు జమ చేస్తున్నారన్నారు. దిల్ మే వైయస్సార్.. హమ్ సబ్ జగన్ కే సాత్" బ్రోచర్లను షేక్ నాజర్, ముస్లిం ప్రతినిధులు, మసీద్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నాజర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి జామియా మసీద్ అధ్యక్షుడు పటాన్ సుభాన్ ఖాన్ , కాజా ,బషీర్ , సర్ఫరాజ్ , అస్సలామ్ , షేక్ అన్వర్ అలీ, పట్టణ ముస్లిం మైనార్టీ మైనార్టీ అధ్యక్షుడు ముల్లా కరీం, షేక్ ఖయ్యుం, షేక్ కుద్దూస్, షేక్ చాన్ భాష, ఇబ్రహీం, జానీ భాష, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైలు ప్రమాదం.. 14 రైళ్లు రద్దు..ఐదు దారి మళ్లింపు

రద్దైన రైళ్లు

30 అక్టోబర్ - రైలు నం. 08527 - రాయ్‌పూర్-విశాఖపట్నం ప్యాసింజర్
30 అక్టోబర్ - విశాఖపట్నం నుండి - రైలు నం. 08528 - విశాఖపట్నం-రాయ్‌పూర్ ప్యాసింజర్
30 అక్టోబర్ - రాయ్‌పూర్ నుండి - రైలు నం. 08527 - రాయ్‌పూర్-విశాఖపట్నం ప్యాసింజర్
30 అక్టోబర్ - విశాఖపట్నం నుండి - రైలు నం. 08528 - విశాఖపట్నం-రాయ్‌పూర్ ప్యాసింజర్
30 అక్టోబర్ - పలాస నుండి - పలాస-విశాఖపట్నం స్పెషల్
30 అక్టోబర్ - పారాదీప్ నుండి - పారాదీప్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్
30 అక్టోబర్ - కోర్బా నుండి - కోర్బా-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్
30 అక్టోబర్ - రాయగడ నుండి - రాయగడ-విశాఖపట్నం ప్యాసింజర్
30 అక్టోబర్ - విజయనగరం నుండి - విజయనగరం-విశాఖపట్నం స్పెషల్
30 అక్టోబర్ - విశాఖపట్నం నుండి - విశాఖపట్నం-గుణపూర్ స్పెషల్

# అయోధ్య చేరిన బాలరాముడు శోభాయాత్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : హైదరాబాద్ కు చెందిన భార్గవ పిక్చర్స్ బాలరాముడి పైన 108 ఎపిసోడ్స్ ఏనిమేషన్ టీవీ సిరీస్ ను అది రూపొందించి డీడీ 8 చానల్లో అతి త్వరలో ప్రసారం కాబోతోంది.. ఆ బాలరాముడి విగ్రహమును తయారుచేసి, అయోధ్య డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో అయోధ్య నగరంలో ప్రముఖ ప్రదేశంలో స్థాపించడానికి భార్గవపిక్చర్స్ అధినేత సత్యకాశీ భార్గవ నిశ్చయించారు.భార్గవ పిక్చర్స్ %డ% దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలరాముడు విగ్రహం రథయాత్ర అక్టోబర్ 20వ తేదీ ఆళ్లగడ్డ నుండి గుంటూరు భీమవరం తాడేపల్లిగూడెం భద్రాచలం సత్తుపల్లి హైదరాబాద్ నాగపూర్ మధ్యప్రదేశ్ మీదగా ఉత్తరప్రదేశ్లోని అయోధ్య నగరానికి అక్టోబర్ 30వ తేదీ సోమవారం చేరుకుంది. అయోధ్యనగరంలోని ఒక ప్రముఖ ప్రదేశంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అయోధ్య డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశాల్ సింగ్ ఐఏఎస్ , గారికి భార్గవపిక్చర్స్ అధినేత సత్యకాశీ భార్గవ,దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి సూర్య రాట్నాల అందించారు ఈ కార్యక్రమంలో నాగసాధువు ఆదినారాయణ స్వామి, కార్తీక్ కార్తీక్ మల్లికార్జున్ పీ ప్రకాష్ వై వెంకటేశ్వర్లు, డి కృష్ణ. పాల్గొన్నారు

# తాపీ కార్మికుడు మృతి పై మాజీ ఎమ్మెల్యే నరేంద్ర సంతాపం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 30వ వార్డుకు చెందిన తాపీ కార్మికుడు కలగంటి శ్రీరాములు ప్రమాదవశాత్తు మూడంత ్స్తుల డాబా పై నుండి క్రిందపడిన ఘటనలో దుర్మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సోమవారం కలగంటి శ్రీరాములు పార్థివదేహాన్ని నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతా పం సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎరసాని శ్రీరామ్మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు అహ్మద్ ఖాన్ , ఆరే వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించకపోతే రహదారులు దిగ్బంధిస్తాం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పంటలు ఎండిపోయి రైతులు సాగునీటి కోసం దిక్కుతోచని స్థితిలో, దయనీయ పరిస్థితుల్లో ఉన్నారనీ, పంటలకు నీరు అందక , తీవ్ర ఇబ్బందులు ఏర్పడి , రైతులు పెట్టిన కోట్లాది రూపాయల పెట్టుబడులు తిరిగిరాని పరిస్థితులు నియోజకవర్గంలో నెలకొన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పొన్నూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణ డెల్టాకు సాగునీరు ఇస్తామన్న పాలకులు, అధికారుల, మాటలు నమ్మి రైతులు ఎకరాకు 30 వేల ఖర్చు చేశారు, కానీ నీరు అందించకపోవటంతో దిక్కు తోచని స్థితిలో నియెజికవర్గ రైతాంగం ఉందన్నా రు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని మళ్లించే అవకాశం ఉన్నప్పటికీ, పులిచిం తల ప్రాజెక్టులో 37 టీఎంసీల సాగునీరు అందుబాటులో ఉన్నప్పటికీ , కూడా నీరును విడుదల చేయడంలో అధికారు లు, పాలకులు మీనమేషాలు లెక్కిస్తు న్నారని ఆరోపించారు. స్థానిక శాసనస భ్యుడు కిలారి వెంకట రోశయ్య, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పాలకులు, పంటలను కాపాడే బాధ్యతను తీసుకోకుండా ప్రచార ఆర్భాటాలకే పరిమితం అయి పోయారని విమర్శించారు. రైతులే చందాలు వేసుకొని పంట కాలువలను బాగు చేసుకుంటునారని, లక్షలాది రూపాయల వ్యయం తో రైతులు కాలువలను బాగు చేసుకుంటుంటే సాగునీటి శాఖ అధికార యంత్రాంగం చేష్టలు ఉడిగి చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్ అనుమర్లపూడి వెళ్తున్న సమయంలో స్థానిక రైతులు కలెక్టర్ ను అపి సాగునీటి ఛానల్ చూపించి, నీరు దిగువ వరకు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు , కానీ నేటి వరకు చుక్క నీరు కిందకి విడుదల కాలేదని చెప్పారు. పంట పొలాలు నెర్రులు బారి, ద్విచక్ర వాహనాలు నడిపేలా మారాయి అన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఎల్లకాలం నడవదని అంబటి రాంబాబు గుర్తుంచు కోవాలన్నారు. ఈ సమావేశంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంటరీ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పట్టణ అహ్మద్ ఖాన్, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పొన్నూరు మండల రైతు విభాగ అధ్యక్షులు వడాలశెట్టి శ్రీనివాసరావు, పొన్నూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు మైల వెంకట రామ రాజు, తానికొండ లక్ష్మి నారాయణ చౌదరి, షేక్ బాజీ సాహెబ్, కరీముల్లా బాజి, అమ్మిశెట్టి వీరబాబు, బొర్రు శివయ్య, మున్నంగి సుబ్బారెడ్డి, షేక్ సుభాని, వినోదు, కోటి, రత్న కుమారి. ఆరె వరప్రసాద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత



తెనాలిటౌన్,మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ పేద ధనిక తేడాలేకుండా ఆరోగ్యం సమకూరుతందని జిల్లా ప్రోగ్రాం అధికారి చుక్కా రత్న మన్మోహన్ అన్నారు. సోమవారం స్థానిక పాండురంగపేట షాది ఖానా ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ బీబిజాన్,డాక్టర్ ఉషారాణి,డాక్టర్ వి.మహిత పాల్గొన్నారు.జనరల్ ఓపి 69,మంది,డెర్మటాలజీ ఓపి.28 మంది,రేడియాలజీ ఓపి 26 మంది,ఆప్తమాలజి ఓపి 68 కి పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమానికి 26వ వార్డు కౌన్సిలర్ షేక్ ఇస్మాయిల్,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల డిపిఎమ్ఓ జంగం శ్యామ్,ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,టీబి సూపర్వైజర్ పల్లికొండ రవికుమార్,ఇన్చార్జి అడ్మిన్ సిహెచ్ రాఘవేంద్రరావు,ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతో దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం




పెదకాకాని మేజర్ న్యూస్ : యుర్వేద వైద్యంతో పలు దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చు అని పెదకాకాని శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు సోమవారం మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో ఎనిమిదవ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థ విజయవాడ వారిచే ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ తో పాటు ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు శిబిరంలో ఆలయానికి విచ్చేసిన భక్తులు పలు వైద్య పరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా ఆయుర్వేద మందులను తీసుకున్నారు కార్యక్రమంలో డాక్టర్ కన్నన్ డాక్టర్ సురేష్ డాక్టర్ భాను ప్రకాష్ డాక్టర్ మోహిద్దిన్ తదితరులు వైద్య సేవలు అందించారు

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ



గుంటూరు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవ కుమార్ సల్లూరి కు తమ యూనివర్సిటీ సీఎస్ఈ విభాగంలో సోమవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఏ నోవెల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ సివియారిటీ ప్రెడిక్షన్ ఆఫ్ దయాబెటిక్ రెటినోపతీ" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ కేవీ క్రిష్ణ కిషోర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 1 ఎస్‌సీఐ, 2 స్కూపస్ ఇండెక్స్ జర్నల్స్, 2 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవ కుమార్ సల్లూరి ను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## యూఎస్ఎఫ్‌తో ఎస్ఆర్ఎం ఎంవోయూ



మంగళగిరి మేజర్ న్యూస్: అంతర్జాతీయంగా పేరున్న యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా(యూఎస్ఎఫ్)తో ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యాపరమైన అవగాహన ఒప్పందం (ఎంవోయూ)కుదుర్చుకుంది. అధ్యాపకులకు లోతైన శిక్షణ, పరస్పర పరిశోధనలు, సాంకేతికత మార్పిడులు, ఇతరత్రా ప్రయోజనకర వర్క్ షాప్‌ల నిర్వహణ కోసం రెండు యూనివర్సిటీల నడుమ ఎంవోయూ జరిగింది. యూనివర్సిటీ ఆవరణలో సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో యూఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కి కీ కరుసన్, ఏపీ ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ డాక్టర్ మనోజ్ కుమార్ అరోరాలు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఫ్లోరిడా యూనివర్సిటీ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ మహాపాత్ర నేతృత్వం వహించారు. ఉమ్మడి పరిశోధనలను దశల వారీగా విస్తృత పర్చుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా అభిప్రాయపడ్డారు. బోధనా పరమైన భాగస్వామ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను పెంచుకునే వీలుందన్నారు. గ్లోబల్ అకడమిక్ ఎక్సలెన్స్కు ఈ ఎంవోయూ దోహదపడుతుందని యూఎస్ఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ డాక్టర్ శ్వేత, డీన్లు డాక్టర్ రంజిత్ థాపా, డాక్టర్ మన్నాథన్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరులో విద్యార్థుల జాతీయ ఐక్యతా ప్రదర్శన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో భారీ ర్యాలీ జరిగింది. జే కే సీ కళాశాల సహకారంతో జరిగిన ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. నాగేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఐక్యత ప్రాముఖ్యత వివరించడానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలలో జేకేసీ విద్యార్థులు కూడా పాల్గొన్నారని నాగేశ్వర రావు అన్నారు. భారత దేశ సంస్కృతి లోనే ఐక్యత ఇమిడి వుందన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు అధికారి ఆర్ రమేశ్చంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం వివిధ రాజ్యాలను ప్రస్తుత ప్రజాస్వామిక దేశంగా ఒక్క త్రాటి పైకి తీసుకురావడంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జన్మ దినం అక్టోబర్ 31 వ తేదీన దేశ వ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినంగా జరుపుకుంటున్నట్టు తెలిపారు. జాతీయ ఐక్యతా దినం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ సోమవారం ప్రదర్శన నిర్వహించినట్టు చెప్పారు. మేరీ మాటి, మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గడచిన రెండు నెలలుగా రాష్ట్రం లో వివిధ పంచాయితీల నుంచి సేకరించిన పదివేలకు పైగా అమృత కలశాలు దేశ రాజధానిలో మంగళవారం అమృత వాటికలో ఐక్యం కానున్నాయని రమేశ్చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి మంగళ వారం బహుమతులు ఇవ్వనున్నట్టు ఆయన చెప్పారు. జేకేసీ కాలేజ్ ఎన్.సీ.సీ. మరియు ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులతో కూడిన భారీ ర్యాలీ నగరంలో ఐక్యత నినాదాలు చేస్తూ సాగింది. జాగర్లమూడి పుల్లయ్య చౌదరి సర్కిల్ లో విద్యార్థుల మానవహారం ఐక్యతకు అద్దం పట్టింది.

## దేశం పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్న దుగ్గిరాల పోలీసులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ విజయవాడలో కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని పాదయాత్ర చేస్తూ మంగళగిరి పార్టీ ఆఫీస్ కి తరలివస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల ను మహిళలను సోమవారం అదుపులోకి తీసుకుని దుగ్గిరాల స్టేషన్కు తరలించారు. స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు దుగ్గిరాల స్టేషన్కు తరలివచ్చి సంఘీభావం తెలిపారు . స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, పసుపులేటి వరదరాజులు ,జంపాల నరేంద్ర నిమ్మగడ్డ నాని ,నారా హనుమంతు రాయుడు, లంక పని తదితరులు మద్దతు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు గుడివాడ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు మహిళా నాయకులు యార్లగడ్డ సుధారాణి, మాదాల సునీత ,నాదెండ్ల నాగమణి ,వేమూరి లక్ష్మీ గౌరీశ్వరి ,నిమగడ్డ శశికళ ,పొట్లూరి రమాదేవి ,బంటు రోజారమణి ,చనుమోలు శ్రీహరి రావు, కాటా రాము ,చింతాకుల సురేష్ ,చెరుకూరి హరిబాబు ,ఎస్ అంజి తదితరులను అదుపులోకి తీసుకున్నారు .ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వంపై పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలినడకన వస్తూ దుర్గమ్మ నుదర్శించుకుని న్యాయం గెలవాలని కాలినడకన దేశం పార్టీ కార్యాలయానికి తరలి వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. నిజం గెలవాలి న్యాయం గెలవాలి అని దుర్గమ్మ తల్లిని దర్శించుకుని రావడం జరిగిందని మహిళ నాయకులు సుధారాణి తెలిపారు . న్యాయం జరగాలని రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని వస్తున్న వారిని అక్రమంగా . అరెస్ట్ చేసి దుగ్గిరాల స్టేషన్ కు తరలించడాన్ని. దుగ్గిరాల మండల నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోశారు.

## వైద్యుడు దారుణ హత్య



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు కొత్తపేటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యునిగా పనిచేస్తున్న సీతారామాంజనేయులు హత్యకు గురయ్యారు. పోలీసులు, సేకరించిన సమాచారం మేరకు...పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం, బెల్లంకొండ నివాసి సత్తెనపల్లి సీతారామాంజనేయులు ఏ సీతారాం గుంటూరువారి తోట, 5 లైను నందు నివాసం ఉంటున్నాడు. గుంటూరు సురక్ష హాస్పిటల్ నందు డాక్టర్ గా పనిచేయుచున్నడు. సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో సురక్ష హాస్పిటల్ నందు పని చేయుచున్న ఖాసిం... డాక్టర్ సీతారాంకు పలు సార్లు ఫోన్ చేసినా తీయలేదు. ఈ నేపథ్యంలో అతను సీతారాం నివాసంకు వెళ్లి చూడగా, తలుపు ఓరగా తెరిచి వుంది. తలుపు తీసుకొని లోపలికి వెళ్లి చూడగా, సీతారాం ఇంటి హాల్ నందు సోఫా కి ఆనుకోని తలపై రక్త గాయాలతో మృతి చెంది ఉండటం గుర్తించాడు. వెంటనే సదరు సీతారాం తండ్రి రామాంజనేయులుకి సమాచారం అందించాడు. ఆయన వచ్చి తన కొడుకు చనిపోయి ఉండటం గమనించి, తగు చర్య నిమిత్తం కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చాడు. విషయం తెలిసిన వెంటనే ఈస్ట్ సబ్ డివిజన్ ఏఎస్పి నాచికెట్ షెల్కే, సిఐ అన్వర్ భాష సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు 2021లో హాస్పటల్లో ఫార్మాసిస్టిగా పనిచేస్తున్న స్వాతి రెడ్డి అనే యువతిని కులాంతర వివాహం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె అమెరికాలో ఎంఫార్మసీ చదువుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో సీతారాం ఒంటరిగా నివసిస్తున్నాడు. ఇరువురికి వివాహం అయినట్లు ఆధారాల కోసం పోలీసులు విచారణ చేపట్టారు. మృతుని తండ్రి రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ముద్దాయి ల ఆచూకీ కొరకు 3 టీమ్స్ ఏర్పాటు చేసి, సదరు ఏరియా లోని %జజ% కెమెరా లను పరిశీలించి, కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.






## సీఎంకు నారా లోకేష్ బహిరంగ లేఖ

మంగళగిరి మేజర్ న్యూస్: రైతులను ఆదుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం ముఖ్యమంత్రి జగన్ కు బహిరంగ లేఖ రాశారు. లేఖలో ఎండిన పంటలు చూస్తే గుండె తరుక్కుపోతోంది. పంటల్ని రైతులు తగలబెడుతుంటే కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. వరి వేసిన పొలాల్లో ఉరి వేసుకుంటోన్న రైతుల్ని చూస్తే హృదయం ద్రవించిపోతోంది. నీరు వదిలి పంటల్ని కాపాడాలంటూ పేర్కొన్నారు. అధికారుల కాళ్లపై పడి ప్రాధేయ పడుతున్న అన్నదాతలు, సాగు నీటి కోసం రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న రైతులే రాష్ట్రమంతా కనిపిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఆంధ్రప్రదేశ్ రైతుల్లేని రాష్ట్రం అయ్యే ప్రమాదం పొంచి వుంది. రాష్ట్రంలో గత వందేళ్లలో ఇంతటి కరవు పరిస్థితులు ఎన్నడూ లేవు. తొలిసారి అతి తక్కువ వర్షపాతం మీ పాలనలో నమోదైంది. రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో ఉంది. అనేక మండలాల్లో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను కేంద్రానికి నివేదించడంలో విఫలమైంది మీ ప్రభుత్వం. ఖరీఫ్ పంటలే నీటికి కటకటలాడుతుంటే, రబీ సాగు ప్రశ్నార్థకమే. కొన్ని ప్రాజెక్టులలో నీటి నిల్వ లేదు, మరికొన్ని ప్రాజెక్టుల్లో నీరున్నా.. పంటలు ఎండిపోతున్నా వదలరు. ఈ అస్తవ్యస్థ పరిస్థితుల్ని ప్రజలకి వివరించేందుకు వచ్చిన చంద్రబాబు గొంతు నొక్కేందుకు తప్పుడు కేసులు పెట్టి జైలులో బంధించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ ఆయనని జైలులో నిర్బంధించే కుట్రలపై సమీక్షించే సమయం ఉంది కానీ, కరువుపై సమీక్షించే తీరిక లేని సీఎం ఉండడం ప్రజల దురదృష్టం. పెన్నా, తుంగభద్ర కాలువల కింద, కృష్ణా డెల్టా లోనూ సాగునీటి కోసం అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. వరి, మిర్చి, పత్తి, వేరుశనగ పూర్తిగా దెబ్బతిన్నాయి. యుద్ధప్రాతిపదికన కరువు మండలాలని గుర్తించి కేంద్రానికి నివేదిక పంపాలి. వ్యవసాయ రుణాలు రద్దు చేయాలి. పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం తక్షణమే అందించాలని లేఖలో లోకేష్ పేర్కొన్నారు.